

# ఏం చేయాలి?

మధ్యాహ్నపు లీలానంద్

హైకోర్టులో రిట్ పిటీషన్‌లు చూసే క్లర్కు ఒక రిట్ పిటీషన్ చూచి "ఎవరీవ్యక్తి? పిచ్చివాడు కాదుకదా!" అనుకుంటూ ఆ రిట్ పిటీషన్ పెట్టిన వ్యక్తి పేరుచూసి పటరాని ఆశ్చర్యం పాలయ్యాడు. ఆ రిట్ పిటీషన్ పెట్టింది ప్రపంచ ప్రఖ్యాత అంతరిక్ష పరిశోధకులైన డాక్టర్ రావుగారు.

తాను పుట్టింది 15 మార్చి 1921 సంవత్సరమన్న విషయం ఒప్పుకుంటూనే తనకు 15 మార్చి 1979 కి 48 సంవత్సరములు మాత్రమే నని, తనకు మరొక పదేళ్ళ సర్వీసు ఉంటుందని, ప్రభుత్వం పంపిన రిటైర్‌మెంటు ఆర్డరుకు స్టే ఇవ్వాలసిందని డాక్టర్ రావుగారు రాష్ట్ర హైకోర్టులో రిట్ వేశారు.

"తాను పుట్టింది 15 మార్చి 1921 అయినప్పటికీ, తనకు 15 మార్చి 1979 కి 48 సంవత్సరములేనని, మరొక పదేళ్ళ సర్వీసు ఉంది" అని చెప్పటానికి డాక్టర్ రావుగారు చెప్పిన వివరణ అత్యద్భుతంగా ఉంది.

అయినప్పటికి అరిట్ పిటీషన్ చెల్లదంటూ, డాక్టర్ రావుగారికి ప్రభుత్వం పంపిన రిటైర్‌మెంటు ఆర్డర్పుకు స్టే ఇవ్వడం విరాకరిస్తూ, రిట్ పిటీషన్‌ని కొట్టివేసింది హైకోర్టు.

* * *

డాక్టర్ రావ్‌గారు ప్రపంచ ప్రఖ్యాత అంతరిక్ష పరిశోధకుడు. అంతరిక్ష పరిశోధనలో అనేక దేశాలలోని విశ్వవిద్యాలయాలలో పరిశోధనలు చేసి అరడజను డాక్టరేట్లు పుచ్చుకున్నాడు. ప్రపంచంలో అనేక ఖగోళ రహస్యాలను కనుగొన్న ఘనత డాక్టర్ రావుగారికే దక్కింది. మనదేశంలో అంతరిక్ష పరిశోధనకు అంకురార్పణ చేసిన అద్భుత మేధావంపన్నుడాయన.

డాక్టర్‌రావుగారి అధ్వర్యంలో అంతరిక్ష పరిశోధన సంస్థ మూడు పువ్వులు, ఆరు కాయల్లా విలశిల్లింది. డాక్టర్ రావుగారి పర్యవేక్షణలో అనేక గ్రహాల ఉపగ్రహాలను, వాటి స్వరూప స్వభావాల్ని కనుగొనడం జరిగింది. ఎన్నో కృత్రిమ ఉపగ్రహాలను, రాకెట్లను ప్రయోగించాడాయన. సభ్యదేశాల్లో మన అంతరిక్ష పరిశోధన సంస్థకు విశిష్ట స్థానాన్ని కల్పించిన మహోన్నత శాస్త్రవేత్త, డాక్టర్ రావుగారు.


ఇన్ని ఘనకార్యాలు సాధించిన డాక్టర్ రావుగారి జీవితాశయం ఒక్కటే....! అదేమిటో తెలుసా....? అంతరిక్ష పరిశోధనలో మరో పది డాక్టరేట్ను తెచ్చుకోవాలన్నదికాదు. దేశానికి శాస్త్ర సంబంధ సలహాదారుడవ్వాలన్నదీ కాదు. కోట్ల రూపాయలు కూడ పెట్టాలన్నదీకాదు. మరే మనుకుంటున్నారు?

'ఈ సువిశాల విశ్వంలో మనం ఒంటరివారమా? లేక మనల్ని పోలిన జీవులు ఏ ఇతర గ్రహాల మీదైనా ఉన్నారా? ఉంటే ఏ గ్రహంమీద ఉన్నారు.' అన్నవిషయం తెలుసుకోవాలన్నదే.

"ఈ అనంత విశ్వంలో మన భూమి ఒక పరమాణువులాంటిది. దానిలో మన మానవజాతి ఏకాకినియై జీవిస్తున్నదా? లేక సుదూర తీరాలలో, ఏ ఇతర గ్రహంమీదైనా మనకు తోడు ఎవరైనా ఉన్నారా?" అన్న ఈ ప్రశ్నకు నేటి వరకు ఏ ఖగోళశాస్త్రవేత్త సరియైన సమాధానం చెప్పడం లేదు.

మెల్కీవే అనే గెలాక్సీలో సూర్యుడు ఒక నక్షత్రం. సూర్యునికున్న గ్రహకుటుంబమే సౌరకుటుంబం. ఆసౌరకుటుంబంలోనిదే మనం ఉంటున్న భూమి. ఈ గలాక్సీలో కోట్లకొలది సూర్యునివంటి నక్షత్రాలు ఉన్నాయి. వాటిలో కొన్నివేల నక్షత్రాలకైనా సూర్యునికున్నట్లు గ్రహకుటుంబాలుండవచ్చు. వాటిలో వెయ్యోవంతు గ్రహాలు తమ నక్షత్రానికి, సూర్యునికి భూమి ఉన్నంత దూరంలో, భూమిమీద మనకున్న వాతావరణం వంటి వాతావరణం కలిగియుండవచ్చు. అలా ఏదైనా నక్షత్రానికి ఒక గ్రహం అంటూ ఉంటే దానిమీద జీవరాశి ఉండి ఉంటుంది. జీవరాశి అంటూఉంటే మన

**ఛీఫ్‌జస్టిస్ జడ్జిమెంటు ఇచ్చేరోజు శరవేగంతో రానే వచ్చింది. ఈ సమస్యపై జడ్జిమెంటు ఎలా ఉంటుందో అని ప్రపంచంలోని వివిధ దేశాలలోని ప్రజలంతా ఎదురుచూస్తున్నారు.**



వంటి మానవజాతి ఉందా....? వాళ్ళ నాగరికత ఎటువంటిది? వాళ్ళు మనకన్నా నాగరికులా? అనాగరికులా....?

ఈ విషయం తెలుసుకోవటానికి ప్రాణాలనైనా త్యజించడానికి వెనుకాడకూడదన్నది డాక్టర్ రావుగారి సుస్థిర నిర్ణయం.

ఆ నిర్ణయంకోసం ఇరవై సంవత్సరాల పాటు అపారవేగంతో పోయే అంతరిక్షనౌకలో విశ్వాంతరాలకు వెళ్ళి, నక్షత్ర గ్రహ కుటుంబాలను గాలించి, ఏ నక్షత్ర గ్రహకుటుంబంలోనైనా మన సోదరులుంటే వాళ్ళతో సుహృద్భావ సంభాషణ జరపాలన్న విషయాన్ని ప్రభుత్వానికి నివేదించారు డాక్టర్ రావుగారు.

కొంతకాలం ప్రభుత్వం వెనుకాడినా, డాక్టర్ రావుగారు పదే పదే అభ్యర్థించటంతో ఆ పరిశోధనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది ప్రభుత్వం.

పరిశోధనకు అవసరమైన అంతరిక్ష నౌకా నిర్మాణానికి కావలసిన సమస్యలన్నీ ఇతర సభ్యులతో. క్షుణ్ణంగా దీర్ఘాలోచనలుచేసి నౌకకు రూపురేఖలు దిద్దారాయన.

*　　*　　*

అది 1 మార్చి 1959 వ సంవత్సరం. ప్రపంచంలో ఏదేశం చేయని అంతరిక్ష పరిశోధనకు నాంది పలికిన శుభదినం. ఆరోజు డాక్టర్ రావుగారు విశ్వంలో మరే ఇతర గ్రహం మీదైనా జీవరాశి అంటూ ఉందా? అన్న విషయం పరిశోధించడానికై దృఢసంకల్పంతో. అపారవేగంతోపోయే అంతరిక్షనౌకలో బయలుదేరి వెళ్ళిపోయారు.

నాల్గు సంవత్సరాలు అంతరిక్ష పరిశోధన సంస్థలోని కంట్రోలు స్టేషన్‌కు డాకర్ రావుగారి నుండి వార్తలు వస్తూనే ఉన్నాయి. మనోధైర్యంతో. క్షేమంగా పయనిస్తున్న డాక్టర్ రావుగారి వద్దనుండి వస్తున్న వార్తలు తెలుసుకొని ఆనంద పడిపోతున్నారు సభ్యశాస్త్రవేత్తలంతా.

*　　*　　*

ఆరోజు అంతరిక్ష పరిశోధనా సంస్థను అంధకారం అలముకుంది. అనుకున్న విధంగా, ఇంతవరకు అందినట్లు డాక్టర్ రావుగారినుండి ఏ విధమైన వార్తలు అందడంలేదు. కంట్రోలు స్టేషన్‌లోని యంత్రాలు సరిగా పనిచేయడం లేదేమోనని అన్నిటినీ కళ్ళుచించుకుని మరీ శల్యపరీక్ష చేశారు. అన్నీ సక్రమంగానే పని చేస్తున్నాయి. కాని డాక్టర్ రావుగారి అంతరిక్ష నౌకనుండి ఏ విధమైన వార్తలు అందడంలేదు. అంతరిక్షనౌక ఏమయిందో ఎవ్వరికీ అంతు పట్టడంలేదు. ఆ అంతరిక్షనౌకను వెదకటం కోసం అంతరిక్ష పరిశోధనా సంస్థ అనేక ప్రయత్నాలు చేస్తూనే ఉంది.

*　　*　　*

మరో పన్నెండుసంవత్సరాలు కాలగర్భంలో కలసిపోయాయి. అంతరిక్ష పరిశోధనా సంస్థకు ఆరోజు నిండుపున్నమిరోజు. అందరిముఖాల్లో ఆనందలక్ష్మి నాట్యంచేస్తోంది. దానికి కారణం పూర్తిగా ఆశలు కోల్పోయిన డాక్టర్ రావుగారి అంతరిక్ష నౌకనుండి ఆరోజు కంట్రోల్ స్టేషన్‌కు వార్తలు అందడమే.

అప్పటి నుండి, రోజూ డాక్టర్ రావుగారి అంతరిక్ష నౌక నుండి వార్తలు అందుతూనే

ఉన్నాయి అ నౌక దినం దినం భూమికి దగ్గరవుతోంది. ఎన్నో ఖగోళరహస్యాలను తెలుసుకు వస్తున్న డాక్టర్ రావుగారి రాకకోసం సభ్యదేశాలలోని శాస్త్రవేత్తలంతా ఎదురుచూసున్నారు.

* * *

అది 1 మార్చి 1979వ సంవత్సరం. డాక్టర్ రావుగారు క్షేమంగా అంతరిక్ష నౌక నుండి భూమి మీద అడుగు పెటిన దినం. దేశదేశాలలోని అనేక విజ్ఞాన సంస్థలు డాక్టర్ రావుగారు తెలియజేసే ఖగోళ వివరాల కోసం ఎదురుచూస్తున్నాయి. అనేక సైన్సు జర్నలు డాకర్ రావుగారి ఇరవై సంవత్సరాల అంతరిక్షయాన అనుభవాలను. వారు కనుగొన్న విజ్ఞాన వింతలను గురించి వ్యాసాలను కోరుతున్నాయి. దేశంలోని శాస్త్రవేత్తలంతా డాక్టర్ రావుగారు ఇరవై సంవత్సరాలువిజయవంతంగా అంతరిక్షయానం చేసిన సందర్భంగా ఘన సన్మానం చేశారు.

* * *

డాకర్ రావుగారు చెప్పబోయే అంతరిక్ష రహస్యాల గురించి ప్రపంచంలోని శాస్త్రవేత్తలంతా ఎదురుచూస్తూ వుంటే. దేనికోసం ఎదురుచూడని డాక్టర్ రావుగారికి రిజిష్టర్ పోసులో ఒక లెటర్ వచ్చింది. "ఏమిటై వుంటుందా?" అని తొందరగా చింపి చూస్తే అది డాక్టర్ రావుగారి రిటైర్‌మెంట్ ఆర్డరు.

"డాక్టర్ రావుగారు 15 మార్చి 1921లో జన్మించినందువల్ల ఆయనకు 15 మార్చి 1979కి 58 సంవత్సరాలు నిండుతాయి. కనుక 1979 ఏప్రియల్ 1వ తేదీ నుండి ఆయన్ని రిటైర్ చేస్తున్నాం" అంటూ ప్రభుత్వం పంపిన లెటరది.


ఆ రిటైర్‌మెంట్ ఆర్డర్సుకు స్టే ఇవ్వమంటూ, తనకు మరొకపదేళ్ళసర్వీసుందంటూ వేసిన రిట్ పిటిషన్ హైకోర్టు కొట్టివేయడం విజ్ఞాన శాస్త్రానికే జీవితం అంకితం చేసి, విజ్ఞాన సూత్రాలకు భిన్నంగా ఉన్న ఏ విషయాన్ని సహించని డాక్టర్ రావుగారికి ఊహించని ఎదురు దెబ్బయింది.

సృష్టి రహస్యాలను తెలిపేది విజ్ఞానశాస్త్రం. ఆ సృష్టిలోని ఒక నక్షత్రమే సూర్యుడు. సౌర కుటుంబం అంటున్న గ్రహాలలో ఒకగ్రహమే భూమి. ఆ భూమి మీద మనమినాడు విజ్ఞాన శాస్త్రం పెటిన భిక్షతో సకల సౌఖ్యాలతో హాయిగా బ్రతుకుతున్నాం. అటువంటి సృష్టి రహస్యాలను తెలిపే విజ్ఞాన సూత్రాలకు లోబడే ఏ దేశం యొక్క రాజ్యాంగంకాని మరే ఇతర నిబంధనలు కాని వుండాలి. అటువంటప్పుడు విజ్ఞాన సూత్రాలకు లోబడి ఉన్న నా రిట్ పిటీషన్ ఏ నిబంధనల ప్రకారం కొట్టివేశారు. విజ్ఞాన సూత్రాలకన్నా అతీతమైనదా మన రాజ్యాంగం, ఇతర బంధనలు" అన్నది డాకర్ రావుగారి పట్టుదల. ఆ పట్టుదలే హైకోర్టులో కేసు కొట్టివేసినప్పటికీ డాక్టర్ రావుగారితో సుప్రీంకోర్టులో మళ్ళీ రిట్ పిటీషన్ వేయించింది.

* * *

ఆరోజు సుప్రీం కోర్టులో డాక్టర్ రావుగారి రిట్‌పై విచారణ జరగబోతోంది. ప్రపంచంలోని అన్ని దేశాలలోని దినపత్రికలలో హెడ్ లైన్సులో ప్రచురింపబడుతున్న డాక్టర్ రావుగారి రిట్‌పై సుప్రీం కోర్టులో జరిగే వాదోపవాదాల సేకరణ కోసం పత్రికా ప్రతినిధులంతా ప్రత్యేకంగా కోర్టుకు చేరారు. ఇంతవరకూ ప్రపంచంలో ఎవ్వరూ పెట్టని అంశంపై డాక్టర్ రావుగారు పెట్టిన రిట్ పిటీషన్‌పై వాదోపవాదాలు వినడానికి దేశంలోని ప్రముఖులంతా ఆసక్తిగా ఆ కోర్టు ఆవరణలో చేరారు.

విచారణ ప్రారంభమయింది. డాకర్ రావుగారే స్వయంగా హుందాగా తన రిట్‌పై వివరణ మొదలు పెట్టారు. "ప్రభుత్వం అంటున్నట్లు నేను 15 మార్చి 1921లోనే పుట్టాను. నేను మామూలుగా పుట్టినప్పటి నుంచి నేటి వరకు భూమి మీదే మెలగి వుంటే నాకు 15 మార్చి 1979కి 58 సంవత్సరములు రావటం న్యాయం కూడా. కాని నేను 1959 మార్చి 1వ తేదీన అపారవేగంతో పోయే అంతరిక్ష నౌకలో బయలుదేరి వెళ్ళి అంతరిక్ష పరిశోధనలు చేసి 1979 మార్చి 1వ తేదిన మన దేశానికి తిరిగి వచ్చాను. నేను ప్రయాణించిన అంతరిక్షనౌక కాంతివేగంలో 90 శాతం వేగంతో. అంటే సెకండుకు 167652 మైళ్ళ వేగంతో ప్రయాణించింది. భూమి మీద ఉన్న వ్యక్తి వాచీలో ఒక గంట గడచిన సమయం కాంతి వేగంతో పోలందగిన (కాంతివేగంలో 90 శాతం) వేగంతో ప్రయాణించే అంతరిక్షనౌకలో ఉన్న వ్యక్తి వాచీలో అరగంటే అవుతుంది. నేను అటువంటి అంత




భూమి

"భూమి ఎలా వుంటుందిరా బాబీ?" అడిగారు మాసారు.

"దీర్ఘచతురస్రాకారంగా వుంటుందిసార్" అన్నాడు బాబీ

"ఎవరు చెప్పారు?"

"నే చూశాను సార్"


"నువ్వు చూశావా?"


"అవునండి వారం వారం తపనుగా వస్తుంది" అన్నాడు బాబీ

(ఎస్. గోవర్ధన్ హనుమకొండ)

అలవాటులో పొరబాటు

-సాయికృష్ణప్రసాద్





పెళ్ళికొడుకు ఆత్రం

"పెళ్ళి ఇంకా రెండు నెలలుందికదా! అప్పుడే ఖళిలేఖలా పోస్ చేస్తున్నావేమిటి," అడిగాడు రామారావ్ పెళ్ళికొడుకు ప్రేమారావ్ని.

"టెమ్ లోపల అందుతాయో లేదోనని. పెళ్ళయాక వారం రోజులకుగాని ఖళిలేఖలు చేరడం లేదు కనుకే ఖళిలేఖలు టైమ్‌లోగా అందక పోతే ప్రజెంటేషన్స్ రావు అందుకే జాగ్రత్త పడుతున్నా" అన్నాడు పెళ్ళికొడుకు ప్రేమారావ్

-ఎల్. రఘుబాబు (కాకినాడ)

రిక్ష నౌకలో 1969 మార్చి 1వ తేదీన బయలు దేరి పయోగాలు చేస్తూ పయనించి 1979 మార్చి 1వ తేదీన తిరిగి రావటం వల్ల అది 10 సంవత్సరాలే అవుతుంది. ఇది విజ్ఞాన శాస్త్రాల సమ్మతమైనది దీనికి శాస్త్రపూర్వకంగా పూర్తి వివరణ కూడా వుంది కనుక ఇప్పుడు నా వయసు 48 సంవత్సరములు మాత్రమే. అందువల్లనాకు మరో 10 సంవత్సరములు సర్వీసు వుంటుంది" అంటారు డాకర్ రావుగారు.

"డాకర్ రావుగారు చెప్పినదంతా శాస్త్ర సమ్మతమైనది కావచ్చు. కాని ప్రభుత్వోద్యోగుల రిటైర్‌మెంటు రూల్సు ప్రకారం ఒక వ్యక్తి తన పుట్టిన తేదీ నుండి 58 సంవత్సరముల వయస్సు వచ్చేవరకు మాత్రమే ఉద్యోగంలో కొనసాగవచ్చు. తరువాత ఆ వ్యక్తిని రిటైరు చేయవలసి ఉంటుంది. డాక్టర్ రావుగారు 15 మార్చి 1921లో జన్మించారని ఆయనే ఒప్పుకుంటున్నారు. ఆయనకు 15 మార్చి 1979కి 58 సంవత్సరములు పూర్తి అవుతాయి. ఆయనకు మార్చి 15 1979వ తేదీనే 58 సంవత్సరములు నిండినప్పటికి మార్చి 31వ తేదీ వరకు ఆయనకు సర్వీసు ఇవ్వబడుతుంది. ఆ తరువాత ఆయన రిటైర్ అయితీరవలసిందే" అంటూ వాదిస్తున్నారు ప్రభుత్వం లాయరు

"నేను మరో పది సంవత్సరములు ఉద్యోగం చేసి మరో రెండు లక్షలు సంపాదించాలన్నది కాదు నాకోరిక. నాకు ప్రభుత్వం జీతం ఇవ్వకపోయినా ఫరవాలేదు. కావాలంటే నేటి నుండి నా మొత్తం జీతం ప్రభుత్వానికే ఇచ్చివేసాను కాని ప్రభుత్వం నన్ను మరో పదేళ్ళు సర్వీసులో కొనసాగనివ్వాలి. ప్రపంచంలోని ఏ దేశ రాజ్యాంగంకాని మరే ఇతర నిబంధనలు కాని సృష్టి రహస్యాలను వివరించే విజ్ఞాన సూత్రాలకు లోబడే ఉండాలి. దీన్ని అంగీకరించి తీరాలన్నదే నా మనోవేదన" అంటారు డాక్టర్ రావుగారు.

"డాక్టర్ రావుగారికి జీతం ఇవ్వటం మానివేయవచ్చుని కాదు ఆయన్ని రిటైర్ చేయడం ఆయనకు 58 సంవత్సరాల వయసు రావటం వల్ల మాత్రమే ఆయన్ని ప్రభుత్వం రిటైర్ చేస్తోంది. ఏ వ్యక్తికైనా 58 సంవత్సరముల వయసు నిండిన తరువాత రిటైర్ చేయాలి అని మాత్రమే రిటైర్‌మెంట్ రూల్సులో ఉంది తప్ప ఆ నిబంధనలలో ఏ వ్యక్తి అయినా డాక్టర్ రావుగారిలా 90 శాతం కాంతి వేగంతో ప్రయాణించే అంతరిక్ష నౌకలో పయనిస్తే ఆ వ్యక్తికి ఈ రిటైర్‌మెంటు నిబంధనలు వర్తించవు అంటూ, అటువంటి వాళ్ళకోసం ప్రత్యేక రిటైర్‌మెంటు రూల్సు అనేవి ఇవ్వబడలేదు కనక డాక్టర్ రావుగారు ప్రభుత్వం జారీచేసిన ఆర్డరు ప్రకారం రిటైర్ అయితీరాలి' అంటున్నారు ప్రభుత్వ లాయర్.

అప్పటికి సాయంత్రం అయిదుగంటలయింది. ఆరోజుతో డాక్టర్ రావుగారి రిట్‌పై వాదోపవాదాలు పూర్తికావటంతో "డాక్టర్ రావుగారి రిట్ పిటీషన్‌మీద డాక్టర్ రావుగారు, ప్రభుత్వలాయర్ వివరించిన వివరణలను సమూలంగా పరిశీలించి సోమవారం జడ్జిమెంటు ఇవ్వబడుతుంది" అంటూ ఆరోజుకు శలవు తీసుకున్నారు ఛీఫ్‌జసిస్.

* *

డాక్టర్ రావుగారి వింత రిట్ పిటీషన్ మీద సుప్రీంకోర్టు ఛీఫ్‌జసిస్ జడ్జిమెంటు ఇచ్చేరోజు శరవేగంతో రానేవచ్చింది. ఈ సమస్యపై జడ్జిమెంటు ఎలా ఉంటుందో అని ప్రపంచంలోని


డా. పి.వి.కె. రావ్, B.A.



సెక్స్ స్పెషలిస్ట్
(వైద్య విద్వాన్ - వైద్యాచార్య)
వివాహము వాయిదా వేయనవసరము లేదు. దురభ్యాసములవలన కలిగిన నరముల బలహీనత, సుఖవ్యాధులకు ఆయుర్వేద చికిత్స. పోస్టు ద్వారా కూడ చికిత్స కలదు.... ...
SUVARNA
రావ్స్ క్లినిక్,
టి.బి.రోడ్, తెనాలి. ఫోన్: 700.



బహుశాస్త్ర పరిశోధకులు త్రికాలజ్ఞులు అయిన వాఙ్మయ మహోధ్యక్ష కళా-ప్రపూర్ణ డాక్టర్ వడ్లమూడి గోపాల కృష్ణయ్యగారిని సంప్రదించండి.
2.2.1126/2, న్యూనల్లకుంట,
హైదరాబాద్-500044.

రాశి. అంశ చక్రాలు-దశాశేషంతో సహాపంపుతూ రు 121 మనియార్డర్ ద్వారా పంపితే పూర్తి జాతక ఫలితాలు రిజిష్టరు పోస్టులో నెలరోజుల్లో పంపడం జరుగుతుంది. విద్య-ఉద్యోగం-ప్రమోషన్-ఆరోగ్యం. సంతానం-కుటుంబసమస్యలు-శల్య వాస్తు గృహవాస్తు మొదలైన విషయాలకై వెంటనే సంప్రదించండి!



ప్రజా పిక్చర్స్ లిమిటెడ్
రిజిష్టర్డ్ ఆఫీసు: 12.11.1455, జవహర్‌నగర్, వార్సిగూడ,
సికింద్రాబాద్. 500 361 (ఆం.ప్ర.)

మీరు కోరుకున్న చలనచిత్రాల్ని మీరు కోరిన విధంగా మీతో నిర్మించడానికి ఏర్పడ్డ ఏకైక ప్రజాసంస్థ చిత్రించటానికి వీలుగా ఉన్నాయి అనుకుంటే మీరు వ్రాసిన తెలుగు కథలను పంపండి. తెలుగు చిత్ర నిర్మాణానికి కావలసినవారు, మాటల పాటల రచయితలు, గాయనీగాయకులు, అసోసియేట్ / సహాయ దర్శకులు. అసోసియేట్ / సహాయ కెమెరామెన్, సహాయ ఆర్ట్ డైరెక్టర్లు. వాద్య కళాకారులు నటీనటులు, మీ యోగ్యతా వివరాలు మాకు వ్రాయండి నటింపగోరేవారు ఫొటోలు పంపండి. త్వరలో ప్రారంభింపబోవు చిత్రానికి గాని, తదుపరి చిత్రాలకుగాని మీ అవసరము కల్గినపుడు మీకు తెలియపరుస్తాము

ప్రజా పిక్చర్స్ లిమిటెడ్.

వివిధ దేశాలలోని ప్రజలంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు

ఛీఫ్ జస్టిస్ హుందాగా తనస్థానం అధిష్టించి డాక్టర్ రావుగారి రిట్ పై తన 638 పేజీల జడ్జి మెంటును సమర్పిస్తూ........

"డాక్టర్ రావుగారి వాదన శాస్త్ర సమ్మత మైనదే కావచ్చు. భూమిమిద ఉన్న వ్యక్తి చేతి కున్న గడియారంలో గంటకాలం గడిస్తే, అదే సమయంలో కాంతివేగంలో 90 శాతం వేగంతో పోయే అంతరిక్షనౌకలోని వ్యక్తి చేతికున్న గడియారంలో అరగంటే గడుస్తుంది అన్నది విజ్ఞాన సూత్రాల ప్రకారం నమ్మదగినదే కావచ్చు. అంతవేగంతో పోయే అంతరిక్ష నౌకలో డాక్టర్ రావుగారు 1959 మార్చినుండి 1979 మార్చి వరకు పయనించడంవల్ల ఆయన వయసు ఇప్పటికి 48 సంవత్సరములే అన్నది కూడా శాస్త్ర సమ్మతమే కావచ్చు. కాని డాక్టర్ రావుగారే తాను 15 మార్చి 1921 లో పుట్టానని ఒప్పుకోవడంవల్ల, మన రిటైర్ మెంట్ రూల్సులో ఒక వ్యక్తికి 58 సంవత్సరములు వచ్చిన తరువాత. ఆ వ్యక్తికి రిటైర్ చేయాలి అని సూచింపబడిందే తప్ప డాక్టర్ రావుగారిలా అంతరిక్షనౌకలో ఉద్యోగంచేసే వాళ్ళకొరకు మరే ఇతర ఎమెండుమెంట్సు లేక పోవటంవల్ల. డాక్టర్ రావుగారి రిట్ పిటీషన్ కొట్టివేస్తున్నాం" అంటూ జడ్జిమెంటు సారాంశం తెలియజేశారు

* * *

డాక్టర్ రావుగారి రిట్ పిటీషన్‌ను కొట్టి వేసిన చీఫ్ జస్టిస్ డాక్టర్ రావుగారిని ఇంటికి ఆహ్వానించి "డాక్టర్ రావుగారూ....! మీరు వేసిన రిట్ పిటీషన్ చాలా గమత్తయిందండి. మీరు చెప్పినది శాస్త్ర సమ్మతమైనదే. కాని రిటైర్ మెంట్ రూల్సులో మీరు తెలియజేసిన ఆ పరిస్థితిలో ఒకవ్యక్తి ఉద్యోగంచేస్తూ ఉంటే అతన్నెప్పుడు రిటైర్ చేయాలి అనే దానికి ప్రత్యేకంగా ఎమెండ్ మెంట్సు అంటూ లేవు. అందువల్ల మీ రిట్‌ని కొట్టివేయవలసి వచ్చింది. మీకు నేను స్నేహ పూర్వకంగా ఒక సలహా ఇవ్వాలనే మిమ్మల్ని పిలవడం జరిగింది. మీరు ఈ విషయాన్ని కేంద్ర లా మినిస్ట్రీకి సమర్పించండి. మీ సమస్య క్షుణ్ణంగా పరిశీలించి కేంద్ర లా మినిస్ట్రీ రిటైర్ మెంట్ రూల్సుకు ఏమైనా ఎమెండ్ మెంట్సు చేస్తే, వాటి ప్రకారం మీరు సర్వీసులో కొనసాగ వచ్చు. అంటూ సహృదయంతో సలహా ఇచ్చారాయన.

* * *

చీఫ్ జస్టిస్ సహృదయ సలహా ప్రకారం తన రిటైర్ మెంటు గురించి తనకు మరో పదేళ్ళ సర్వీసు ఉన్నదని ప్రభుత్వం తనకు పంపిన రిటైర్ మెంట్ ఆర్డర్సు తప్పంటూ కేంద్ర లా మినిస్ట్రీకి అప్లయి చేశారు డాక్టర్ రావుగారు.

డాక్టర్ రావుగారి సమస్యను కేంద్ర లా మినిస్ట్రీ పరిశీలనకు పూనుకుంది. డాక్టర్ రావుగారు తన అప్లికేషన్‌తోపాటు తనకు మరొక పదేళ్ళ సర్వీసు ఉంది అనటానికి ఆధారంగా సమర్పించిన వివరణపై తమ అభిప్రాయం తెలియ జేయవలసిందని ప్రభుత్వ శాస్త్ర సంబంధ సలహాదారను కోరింది లా మినిస్ట్రీ

డాక్టర్ రావుగారు తన అప్లికేషన్‌కు ఆధారంగా సమర్పించిన వివరణ పరిశీలించిన కేంద్ర శాస్త్ర సంబంధసలహాదార్లు కూడా డాక్టర్ రావుగారు చెప్పిన విషయం నిజమేనని. శాస్త్ర సమ్మతంగా ఆయనకు 48 సంవత్సరములేనని, విజ్ఞాన సూత్రాలకు లోబడి ఆయనకు మరో 10 ఏళ్ళు సర్వీసు ఉంటుందని తెలియజేశారు.

ఈ వింత సమస్యను ఏం చేయాలి ? సృష్టి రహస్యాలను తెలియజేసే విజ్ఞాన సూత్రాలకు లోబడే మన ఏ నిబంధనలైనా ఉండాలి అన్న మాట నిజమే. అటువంటప్పుడు డాక్టర్ రావుగారు తెలియజేసిన పరిస్థితిలో ఏ వ్యక్తి అయినా ఉద్యోగం చేస్తే అటువంటి వాళ్ళకోసం ప్రత్యేక రిటైర్ మెంట్ రూల్సుని రూపొందించాలా ? అన్నది కేంద్ర లా మినిస్ట్రీకి తెగని సమస్యలా తయారైంది.

ఈ చిక్కు సమస్యను కేంద్ర లా మినిస్ట్రీ ఎలా పరిష్కరిస్తుందా....? అని ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు ప్రపంచంలోని దేశ దేశాల ప్రజలంతా....

ఈ సమస్య చాలా గమ్మత్తుగా ఉంది కదూ....? ఈ చిక్కు సమస్యను గురించి కేంద్ర లా మినిస్ట్రీ ఏం చెపుతుంది ? ఎలా పరిష్కరిస్తుంది. అని మీరూ ఆత్రుతగా చదువుతున్నారు కదూ....? కాని ఈ సమస్య కేంద్ర లా మినిస్ట్రీలో ఇంకా "ఏం చేయాలి ?" అన్న పరిస్థితిలోనే ఉంది.

*

## అంకితం

ఈకథను ఊపిరిఅయిన "విశిష్టసాపేక్ష సిద్ధాంతా"న్ని కనుగొన్న ఐన్‌స్టీన్ మహాశయునికి అంకితం.

రచయిత



## బాధ

"ఒరేయ్! నిన్ను కొట్టినందుకు మూడ్రోజుల నుంచీ బాధ పడుతున్నారా!" అన్నారు మాస్టారు రఘుతో.

"ఫరవాలేదు లెండి సార్!" అన్నాడు రఘు

"ఫర్వాలేదేమిటి నా మొహం కొట్టినందుకు చెయ్యంతా వాచి నే బాధపడుతూంటే" అన్నారు మాస్టారు.

—వి. మల్లిఖార్జునరావు (తెనాలి)

ఇదీ పరిస్థితి! —కొపల్లి ఆనంద్

